


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 24 నవంబర్ 2025

పేజీలు 8


# ముక్కా ఫౌండేషన్ "కనుల పండుగ"





* ప్రజల కంటి వెలుగు కోసం భారీ ఐ క్యాంప్
* వేలాదిగా హాజరైన ప్రజలు
* 600 వందల మంది కళ్ళ జోడ్లు
* 150 మంది కి ఆపరేషన్ కోసం సిఫారసు
* వైద్య సేవలు అందించిన అరవింద్ కంటి ఆసుపత్రి,,

2లో..

రైల్వేకోడూరులో ప్రజా శ్రేయస్సుకి, సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనంగా సాగుతున్న ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్స్ సేవలు ఆదివారం మరో మారు ప్రజలకు ముక్కా ఫౌండేషన్ కనుల పండుగ రైల్వే కోడూరు నందు గొప్పగా నిర్వహించడం జరిగింది.








## గూడుపల్లె సమీపంలోని ధనం గుండు

-శాసనాలు...చరిత్రకు ఆనవాళ్లు..

-కనుమరుగవుతున్న పురాతన శాసనాలు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని అత్యంత పురాతన శాసనాలు చరిత్రకు ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి. దేవనాగరి, తెలుగు, తమిళ లిపిలో శాసనాలు ఉన్నాయి. క్రీస్తు శకం ఐదవ శతాబ్దం నుంచి 17వ శతాబ్దం వరకు రాజులు, చక్రవర్తులు, పాలెగాళ్లు వేయించిన శాసనాలు ఇవి. ఈ ప్రాంతాన్ని పాలించిన పల్లవులు, చోళులు, చాళుక్యులు, విజయనగం రాజులు, పాలెగాళ్లు ఆ రోజుల్లో కవులు, పండితులు, కళాకారులు, వీరులకు మాన్యాలు, భూములు, అగ్రహారాలు దానాలు చేశారు. ఆ వివరాలను రాళ్ల మీద చెక్కించారు. ఈ శాసనాల ద్వారా రాజుల చరిత్ర, వంశ వివరాలు, పరిపాలనా విధానాలు, ఆ కాలం నాటి ఆచార వ్యవహారాలు వెల్లడవుతున్నాయి. ఒక్క ములకల చెరువు మండలంలోనే 30కిపైగా పురాతన శాసనాలు వెలుగులోకి వచ్చాయి. ఈ శాసనాలు దిక్కూ మొక్కూ లేకుండా ఉన్నాయి. ఈ శాసనాలను గుప్త నిధుల ముఠాలు నాశనం చేస్తున్నాయి. చరిత్రను చెరిపేస్తున్నా కాపాడేదిక్కు లేకుండా పోయింది. పురావస్తుశాఖ పట్టించుకోకుంటే మిగిలిన చారిత్రక సంపద కూడా



మిగతా 2లో

## సింగిల్ విండో "దశ" మారుస్తాం

-నిలబడ్డ కార్యకర్తకు పట్టాభిషేకం

-సిద్ధవటం నుండే కార్యకర్తల పండుగ మొదలు,,

-అట్టహాసంగా ప్రమాణ స్వీకార మహోత్సవం,,

-కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుంది

-రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**సిద్ధవటం,మేజర్ న్యూస్:** టిడిపికి నమ్మిన అసలైన నాయకుడు,కార్యకర్తకు పట్టాభిషేకంకు సిద్ధవటం మండలం వేదిక అయ్యింది.సింగిల్ విండో చైర్మెన్‌గా పసుపు సైనికునికి అవకాశం లభించడంతో "దశ" మారుతుంది అని తెలుగుతమ్ముళ్లు హర్షంవ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సిద్ధవటంలో

మిగతా 2లో



సూర్య www.suryaa.com



# ఆదివాసుల అంటే అంత అలుసా



పీలేరు మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కేంద్ర ప్రభుత్వం గిరిజనుల ఆదివాసుల పైన అవలంబిస్తున్న వైఖరి పట్ల దాడుల పట్ల ఈరోజు( %ూ్రా్ణూ%) గిరిజన యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్ పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు వెంకటగిరి రాజేష్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిల్లా విజయ్ కుమార్, రాజేష్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో కార్పొరేట్ శక్తుల లబ్ది కొరకై అడవి సంపద అయినటువంటి కలప, ఖనిజాలు దోపిడీకి గురవుతున్న సందర్భాల్లో అటవీ సంపద,అటవికులైన ఆదివాసి గిరిజనులకే చెందాలన్నారు అలాగే బీసీ సంక్షేమ సంఘం నాయకులు మహేష్ యాదవ్, గురునాథం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ఆదివాసుల పైన చిత్తశుద్ధి ఉంటే ఆదివాసి బిడ్డల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ వేలూరు పురుషోత్తం, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్ ఆదివాసి గిరిజనుల జీవితాలు బిక్కుబిక్కుమంటూ వెళ్ళదీయాల్సిన పరిస్థితి నెలకొందని ఆదివాసీలకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రత్యేక హక్కులు ఏమయ్యా అని ప్రశ్నించారు. సిపిఐ పీలేరు నియోజకవర్గ కన్వీనర్ టిఎల్ వెంకటేష్, విద్యార్థి విభాగం నాయకులు భాను ప్రకాష్ మాట్లాడుతూ ఒకవైపు ఆదివాసి గిరిజనుల హక్కులను అణిచివేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పదేపదే ప్రకటనలు చేస్తున్న సమయంలో ఆదివాసి గిరిజను సంఘాలు ఐక్యంగా రాజ్యాంగంలో పొందుపరిచిన తమ హక్కులను కాలరాస్తున్న తీరుపై గొంతెత్తడంతో ఆదివాసి గిరిజన జీవితాలు చిద్రమవుతున్నాయని అన్నారు. వైయస్సార్సీపి విద్యార్థి విభాగం నాయకులు మాలతోటి నరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాలలో చేపట్టిన ఆపరేషన్ కగార్ పై ఆదివాసి గిరిజన జీవితాల్లో ఆందోళనలు నెలకొన్నాయని అడవిని నమ్ముకున్న వారు క్షణక్షణం బిక్కుబిక్కుమంటూ జీవితాలు వెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్,,మాల మహానాడు జెట్టి మల్లికార్జున, సద్దల రామచంద్ర,ఎర్రబెల్లి మల్లికార్జున,ఇరాగన్న,గురప్ప తదితరులు పాల్గొన్నారు.


## ముక్కా ఫౌండేషన్ "కనుల పండుగ"



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్: కంటి చూపు మనిషికి ఎంత ముఖ్యమో రాజకీయంలో సేవ చెయ్యడం అంతే ముఖ్యం.అలాంటి సేవ చేసేందుకు తమ ముక్కా ఫౌండేషన్ తరుపున రైల్వే కోడూరు లో ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోడూరులో నిర్వహించిన ఐ క్యాంప్ ను నిర్వహించి దాదాపు 3 వేల మంది కి అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యుల చే విజయవంతం గా నిర్వహించి 600 వందల మందికి కంటి అద్దాలు అందించి,150 మందికి ఆపరేషన్ కోసం తరలించి భారీ కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి టిడిపి ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి , ముక్కా సాయి వికాస్ రెడ్డి లు ధన్యవాదములు తెలియజేశారు. ప్రజల కంటి వెలుగు కోసం ముక్కా ఫౌండేషన్ నిర్వహించిన కనుల పండుగ కు ప్రజల నుండి భారీ స్పందన లభించింది. మూడు వేల మంది వైద్యం కోసం హాజరవడం, 600 మందికి పైగా ఉచిత కళ్లజోడు అందజేయడం,శాస్త్ర చికిత్స అవసరమైన 150 మందిని తిరుపతిలోని అరవింద హాస్పిటల్ కు నాలుగు ప్రత్యేక బస్సులలో ముక్కా రూపానంద రెడ్డి దగ్గరుండి పంపించారు.

### సేవ చేయడం మా అదృష్టం:ముక్కా రూపానంద రెడ్డి

రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అదృష్టం మాకు దక్కిందని రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జి,కూడా చైర్మన్,ముక్కా ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానంద రెడ్డి తెలియజేశారు.ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఐ క్యాంప్ విజయవంతం కావడం చాలా ఆనందంగా ఉందని, రైల్వేకోడూరు ప్రజలు ఎలాంటి కంటి సమస్యలు ఎదుర్కోకూడదన్న సంకల్పంతో ఫౌండేషన్ ఇప్పటికే ఐదు ఉచిత ఐ క్యాంపులను వివిధ మండలాల్లో నిర్వహించిందనీ, ఆ కార్యక్రమాల కొనసాగింపుగా ఆదివారం ఆరవ ఉచిత ఐ క్యాంప్‌ను రైల్వే కోడూరు లో నిర్వహించామని,భవిష్యత్తు లో



కూడా మరిన్ని సేవలు అందిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ ఏ అరవ శ్రీధర్,ముక్కా వరలక్ష్మి,ముక్కా సాయి వికాస్ రెడ్డి మరియు టీడీపీ,జనసేన,బిజెపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.





# సింగిల్ విండో "దశ" మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి)సింగిల్ విండో చైర్మన్‌గా దశరథ నాయుడు ప్రమాణ స్వీకారం కు ముఖ్య అతిథులుగా రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు, డిసిసి బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు.



### నమ్ముకున్న వారికి అందలం



తెలుగుదేశం పార్టీని నమ్ముకుని,పార్టీ అభ్యున్నతికి, అభివృద్ధికి శక్తివంచన లేకుండా నిస్వార్ధంగా సేవలు అందించిన దశరథ నాయుడు కష్టానికి ఫలితం దక్కిందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం నాడు సిద్దవటం నందు పర్యటిస్తూ స్థానిక బెటాలియన్ కళ్యాణ మండపం నందు నూతన సింగల్ విండో చైర్మన్ అభినందన సభకు ఆయన కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డితో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల వ్యాప్తంగా ప్రతి రైతుకు అందుబాటులో ఉంటూ రైతుకు అన్ని సమయానికి అందే విధంగా కృషిచేస్తూ సొసైటీ అభివృద్ధికి దోహదపడాలని పాలకవర్గానికి ఆయన తెలియజేశారు. అదేవిధంగా అంతకుముందు సొసైటీ చైర్మన్ దశరథ నాయుడు మాట్లాడుతూ తన చైర్మన్ ఎంపిక పట్ల కృషి చేసిన చమర్తికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అంకితభావంతో పనిచేస్తానని,ఆయన తెలియజేశారు. అంతకుముందు పర్యటనలో భాగంగా చమర్తి జగన్ మోహన్ రాజుకి నాయకులు భారీ ఎత్తున బాణాసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గూడుపల్లె సమీపంలోని ధనం గుండు

(మొదటి పేజీ తరువాయి) అంతరించేపోయే ప్రమాదం లేకపోలేదు. ములకలచెరువు మండలంలో ఉన్న కొన్ని శాసనాల గురించి తెలుసుకుందాం.

### ధనం గుండు కథ ఇది...

ఇది పదహారవ శతాబ్దం నాటి కథ. ఆ ఊరి పేరు సోమయాజులపల్లె. అంతా బ్రాహ్మణులే. యజ్ఞయాగాదులతో నిత్యం సందడిగా ఉండేది. యాగ పండితులకు సంపదకు కొదవలేకుండా ఉండేది. ప్రతి ఇల్లు వస్తు కనక ధన ధాన్యాలతో కళకళలాడేది. ఇలాంటి ఊరిపై దివిటీ దొంగల కన్ను పడింది. రాత్రి గాఢనిద్రలో ఉన్న పల్లె మీద దివిటీ దొంగలు మెరుపుదాడి చేసి అందినంత దోచుకున్నారు. భయంతో జనం ఇళ్ల ముందు గుంతలు తవ్వి సంపదను పాతి పెట్టారు. ఆచూకీ కోసం దివిటీ దొంగలు కొట్టి హింసించారు. తరచూ దొంగలు దాడి చేస్తుండడంతో జనం విసిగిపోయి బతుకు జీవుడా అంటూ ఊరొదిలి వెళ్లిపోయారు. తుప్పలూ బండరాళ్లతో సోమయాజులపల్లె బీడుబడిపోయింది. ఊరు ఉన్న ప్రాంతంలో వందల ఏళ్ల నాటి సంపద ఉంటుందని గుప్త నిధుల ముఠాల నమ్మకం. ఏ బండ కింద ఏముందోనని అనుమానంతో బండరాళ్లన్నీ తవ్వి గుల్ల చేశారు. ఇక్కడ మాత్రం పెద్ద బండరాయి అలాగే ఉండిపోయింది. దీనికి ధనం గుండు అనే పేరు మిగిలిపోయింది. ఈ గుండు కింద నిధులు ఉంటాయని తరచూ పగులగొట్టే ప్రయత్నం చేశారు. గతంలో గుండుపై రంధ్రం వేసి నల్ల మందు కూర్చి పేల్చే ప్రయత్నమూ చేశారు. ములకలచెరువు మండలం గూడుపల్లె సమీపంలో ఉన్న ఈ భారీ బండరాయి చారిత్రక సంపద అని చాలా మందికి తెలియదు. ఈ బండరాయి మీద 16వ శతాబ్దం నాటి తెలుగు శాసనం ఉంది. రాతి మీద చెక్కినవి కానీ కనిపించకుండా ఉన్నాయి.

### కనుగొండ శాసనం...

ములకలచెరువుకు సమీపంలోని కనుగొండపై కనుగొండరాయస్వామి ఆలయాన్ని విజయనగరరాజులు నిర్మించారు. చక్రవర్తి సదాశివరాయలు కోరిక మేరకు సామంతరాజు ఈ ఆలయాన్ని కట్టించారు. దూపదీప నైవేద్యం కోసం 18 నివర్తనాల భూమిని మాన్యంగా ఇచ్చారు. ఈ వివరాలను ఆలయం ఎదుట ఉన్న బండపై శాసనం వేయించారు. ములకలచెరువు నుంచి మదనపల్లెకు వెళ్లే మార్గంలో కొండపై ఈ శాసనాన్ని చూడవచ్చు. శాసనమున్న బండ కింద నిధులు ఉంటాయని దుండగులు ఎన్నోమార్లు బండను పక్కకు తీసి తవ్వకాలు జరిపారు.

### స్వస్థతా శాసనం...

దేవళచెరువు సమీపంలోని పెద్దేరు వద్ద తెలుగులో స్వస్థతా శాసనం ఉంది. తూర్పున సూర్యుడు, పశ్చిమాన చంద్రుడి బొమ్మలను పెద్ద బండపై చెక్కారు. 15వ శతాబ్దం నాటి మంత్ర, తంత్రాలను పేర్కొంటూ శాసనం వేయించారు. జబ్బుపడిన పిల్లలు, అస్వస్థతకు గురైన పెద్దలు, రోగాల బారిన పడ్డ గొర్రెలు, ఇతర జంతువులను ఈ శాసనం ఉన్న బండపై దొర్లిస్తే జబ్బులు నయమవుతాయని అప్పటి నమ్మకం. ఈ నమ్మకంతోనే స్వస్థతా శాసనమున్న బండను పూజించేవారు. జబ్బుపడిన పిల్లలు శాసనమున్న బండపై దొర్లించి ఆరోగ్యం ప్రసాదించాలని సూర్య, చంద్రులను ప్రార్థించేవారు.

### దేవళచెరువు మొరవ వద్ద పల్లవ శాసనం...

పర్తికోట సమీపంలోని దేవళచెరువు మొరవ వద్ద పల్లవ చక్రవర్తి మూడవ నరేంద్రవర్మ వేయించిన శాసనం ఉంది. ఈ చెరువును తవ్వించి ఆయన శాసనం వేయించారు. చెరువు కింద సాగయ్యే 20 కుంట్ల ధాన్యం కట్టమీదున్న అంకాల పరమేశ్వరి అమ్మవారి పూజా కార్యక్రమాలకు వినియోగించాలని శాసనంలో రాశారు. ఈ శాసనంలో పల్లవ చక్రవర్తుల వంశావళి, ఇతర వివరాలు ఉన్నాయి. పదేళ్లకు ముందు తమిళనాడుకు చెందిన పురావస్తు శాఖాధికారులు వచ్చి శాసనాన్ని పరిశీలించారు. ఈ ప్రాంత ప్రజలు ఈ శాసనాన్ని సొసవరాయిగా పిలుచుకుంటారు.

### గౌడచెరువు శాసనం...

కాలువపల్లె పంచాయతీ బుద్దలవారిపల్లె సమీపంలో గౌడచెరువు కట్ట మీద తెలుగు శాసనం ఉంది. ఇది 15వ శతాబ్దం నాటిది. ఈ ప్రాంతాన్ని పాలించిన తిరువెంగల రాజు ఈ శాసనాన్ని వేయించారు. ఈ చెరువు కింద ఐదెకరాల రాజమాన్యం తిరుపతి వేంకటేశ్వరస్వామి కైంకర్యం కోసం ఇస్తూ శాసనం వేయించారు. ఈ భూమి ద్వారా వచ్చే ఆదాయం శ్రీనివాసుడి పూలంగి సేవకు ఉపయోగించాలని శాసనంలో పేర్కొన్నట్లు పురావస్తు అధికారులు తేల్చారు. ఈ శాసనంలోని వివరాలను అమలు చేయాల్సిన బాధ్యతను కాలువపల్లె సామంతుడికి అప్పగించారు. ప్రభువు పేరిట వారి పురోహితుడు ఈ శాసనాన్ని వేయించారు.



# పోతు గుంటకు ఘన సత్కారం

## శివయ్య సేవ లభించడం ఎంతో అదృష్టం



రాజంపేట, మేజర్ న్యూస్: శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు ను నందలూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆదివారం రాజంపేట మండలం వైబియన్ పల్లెలోని చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు స్వగృహంలో ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పోతు గుంట రమేష్ నాయుడు సమాజ సామాజిక సేవలతో పాటు భారతీయ జనతా పార్టీలో విశిష్ట సేవలు అందించడం తద్వారా ఆ శివయ్య సేవకుడిగా శ్రీశైలం బోర్డు చైర్మన్ పదవి దక్కడం ఆయన చేసుకున్నఅదృష్టం అన్నారు. శ్రీశైలం దేవస్థానానికి సరైన వ్యక్తికి చైర్మన్ పదవి లభించిందని తద్వారా ఆలయం అన్ని విధాల అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. చైర్మన్ పదవి లభించగానే పోతుకుంట రమేష్ నాయుడు టిటిడి నుండి 25 కోట్ల రూపాయలు శ్రీశైలం అభివృద్ధికి తీసుకు రావడం శుభ పరిణామం అన్నారు. కూటమి ప్రభుత్వంలో అందరి సహకారంతో ఆ దేవదేవుడి దయవల్ల పోదుగుంట రమేష్ నాయుడు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మనసారా ఆ భగవంతుని వేడుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ శ్రీశైలంలాంటిమహోన్నతక్షేత్రం యొక్క క్షేత్రపాల కుడిగా నాకు అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. శివయ్య దయతో అన్ని విధాల ఆలయ అభివృద్ధికి కృషి మంచి పేరు తీసుకువస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఏపి అలీ షేర్ రాజంపేట మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ బెస్త సుబ్రహ్మణ్యం తెలుగుదేశం నాయకులు తుమ్మాది శివకుమార్ పోమ్మల శివ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి శ్రీ అయ్యప్పస్వామి ఉత్సవ కమిటీ ఏర్పాటు

## – సభ్యులుగా మార్పురి సుధాకర్ నాయుడు,ఆర్.రాజశేఖర్ రెడ్డి





మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : మదనపల్లి పట్టణంలోని ప్రముఖ ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీఅయ్యప్ప స్వామి దేవస్థాన కమిటీ ఉత్సవ కమిటీని నియ మించారు. అయ్యప్పస్వామి మాల ధరించే భక్తుల సౌకర్యార్థం ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు,ఇరుముడి, పడిపూజ,గ్రామోత్సవం, అన్నదానం భారీగా నిర్వహించేలా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మేరకు మార్పూరి సుధాకర్ నాయుడుని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీలో ముఖ్యుడిగా, ఆలయాన్ని అభివృద్ధిచేసే వారినిసభ్యులుగానియమిస్తూ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖఉత్తర్వులుజారీచేసింది. ఈ ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసే విషయమై స్థానికుల విన్నపం మేరకు సుధాకర్ నాయుడు, ఇతర ముఖ్యులను ఉత్సవ కమిటీలో నియమిస్తే బాగుంటుందన్న సూచనలతో నియ మించారు. అదేవిధంగాఆలయకమిటీసభ్యులుగా ఆర్.రాజ శేఖర్ రెడ్డి,యం.రమణ రావు,బీజేపీ (కోసూరి) భవాని, బండిఅమరనాథ్,కే.శివమూర్తి, డంకనా చారి, జి.ఆనంద నాయుడు,బి.మహేష్,ఏవి రమణ నియమితులైనవారిలోఉన్నారు. అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికోసంఅన్నివిధాలుగా కృషి చేస్తా మనిఈ సందర్భంగామార్పూరిసుధాకర్ నాయుడు, రాజ శేఖర్‌రెడ్డి,ఆలయకమిటీసభ్యులు తెలియజేశారు.



# పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించి,30 శాతం ఐ.ఆర్ ప్రకటించాలి

## – మాజీ శాసన మండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి డిమాండ్




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** 12వ వేతన సవరణ అమలు ఆలస్యమవుతున్న కారణంగా 30 శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం హార్సిలీహిల్స్ నందు జరిగిన ఎస్టీయు రామసముద్రం మండల కౌన్సిల్ మరియు మండల 30 వసంతాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అయన మాట్లాడుతూ 2023 జూలై నుండి 12 పిఆర్సి అమలు కావలసి ఉండగా ఆలస్యమైనందు వలన ప్రస్తుత ప్రభుత్వం 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించాలని,12 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనర్లు మధ్యంతర భృతి కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్,జిపిస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,11వ పిఆర్సి బకాయిలను,డిఎ,సరెండర్ లీవ్ బకాయిలు విడుదల చేయాలని,ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెన్షన్ రూల్ ఆమెండ్మెంట్, సీపీఎస్ రద్దు మరియు సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని జేఏసీఎంఈ మద్దతుతో డిసెంబర్ 9వ తేది ఛలో పార్లమెంటులో భాగంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకం శివారెడ్డి,పోకల మధుసూదన,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కడియాల మురళి, కార్యదర్శి రాజారెడ్డి,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అయూబ్,రమాదేవి,ఎస్టీయు నాయకులు సురేష్,వేణుగోపాల్ రెడ్డి, నరసింహులు, భాస్కర్ రెడ్డి,జనార్ధనరెడ్డి, నరసింహులు సుబ్బారెడ్డి, మహమ్మద్ ఖాన్,అనిల్ కుమార్,సురేష్,ప్రకాష్ రెడ్డి, చంగల్రాయ చారి,శంకర,ప్రసాద్,జగన్,కేశవ కుమార్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీనీ బలోపేతం చేద్దాం




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పొతల సాయినాథ్‌ఆధ్వర్యంలో నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం రోజున రక్తదానం చేసిన జనసేన పార్టీ కార్యకర్తలను ఘనంగా సన్మానం చేయడంతో పాటు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని త్వరలో రాబోయే స్థానిక సర్పంచ్ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తరఫున విజయకేతనం ఎగర వేయాలి ఆ దిశగా గ్రామ మండల స్థాయి నాయకులతోఅందరూకలిసికట్టుగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జనసేన పార్టీ సీనియర్ నాయకులుకార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం ఎస్‌టియు నూతన కార్యవర్గ ఎన్నిక రాయచోటి డైట్ లో జరిగిన రీజినల్ సమావేశం లో సుండుపల్లి ఎస్‌టియు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎస్‌టియు నాయకులు అరిఫులా తెలిపారు. ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారాలు, పాఠశాల బలోపేతానికి కృషి చేస్తుంది. మండలఅధ్యక్షులుగాబి.భీమలనాయక్, ప్రధానకార్యదర్శిగా పి.ఆంజనేయులు, కోశాధికారి గా అంజాద్ బాషా, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ నాయక్,కృష్ణా నాయక్, రాం ప్రసాద్ , నాగముని నాయక్ ,కార్యదర్శులుగా ప్రసాద్ రెడ్డి, నదీమ్ అహ్మద్, లక్ష్మి శేఖర్, హుసేన్ బాషా, నాగరాజ నాయక్,నరసింహులు,రాజశేఖర్,పి రామయ్య ,సిద్ధయ్య, మహిళా కన్వీనర్లుగా పద్మ నాగరత్నలను జిల్లా కౌన్సిలర్లుగా రవీంద్ర రెడ్డి, అరిఫుల్లా, గణపతి నాయక్, ఇస్మాయిల్ మణికంఠ ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కార్యదర్శి మధు, రవీంద్ర రెడ్డి, జిల్లా మైనారిటీ కన్వీనర్ మున్వర్ బాషా ఇంక జిల్లా నలుమూలల నుంచి ఎస్‌టియు నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# మదనపల్లిలో షాదీ మహాల్ నిర్మాణాన్ని పూర్తి చేయండి

## – రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు వినతి

## – టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.మస్తాన్



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : మదనపల్లి పట్టణం,ఇందిరా నగర్ లో అసంపూర్తిగా ఉన్న షాదీ మహాల్ ను పూర్తిచేయాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఏ.మస్తాన్ విన్నవించారు. శనివారం మంత్రి ఫరూక్ మదనపల్లి పట్టణంలో పర్యటించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసగృహం వద్ద జరిగిన మైనార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారి కమ్యూనిటీకి సంబంధించి అభివృద్ధి,సంక్షేమం,సమస్యల గురించి ప్రస్తావించారు. ఇం దులోభాగంగా రాష్ట్రంలోనేతొలిసారిగా ముస్లిముల వివాహాలకు సంబంధించి షాదీ మహల్ ను 2000 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించడం జరిగిందన్నారు. సుమారు 25 సంవత్సరాల అవుతున్న ఇప్పటివరకు పూర్తి కాలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి వెంటనేనిధులు మంజూరుచేసిషాదీ మహాల్ పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్.ఆర్.వీధి బాబా,సాజిద్,దాదు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన గీతాజయంతి పోటీలు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** గీతా జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పోటీలు ఘనంగా జరిగాయి.తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ప్రోగ్రాం అసిస్టెంట్ డాక్టర్ టి గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణల ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.అన్నమయ్య జిల్లా నలుమూలల నుండి నూరు మందికి పైగా బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేయగా, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు విశిష్ట అతిథిగా విచ్చేసి పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సంగరాజు శారద, ఉపాధ్యాయులుశ్రీనివాసులు,ఆదిలక్ష్మి, హైమావతీల పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలలో బాల బాలికలు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. భగవద్గీత 14వ అధ్యాయంలో పురం వన్యశ్రీ, ఏ కుశాల్, ఎన్ ఉజ్వల వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు సంపాదించారు. 16వ అధ్యాయం నుండి పి రేణు శ్రీ, శివ పార్వతి, విక్రమ్ లు వరుసగా బహుమతులు పొందారు. నిత్యజీవితంలో భగవద్గీత – భావ విశ్లేషణ అనే అంశంపై పి శ్రీనివాసులు, వీరేంద్ర తేజ, వెంకట శివలు బహుమతులను సంపాదించారు.ఈ మూడు విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన బాలబాలికలకు వరుసగా 1116, 816, 516 రూపాయల నగదు బహుమతి, జ్ఞాపిక, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.పోటీలలో చక్కని ప్రతిభను కనబరిచిన హర్షిణి, మహాశ్రీ, ఈక్షితలకు ప్రోత్సాహకంగా రాజంపేటకు చెందిన భగవాన్ గీతా సేవా సత్సంగం వారు, చిట్వేలుకు





చెందిన ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ వారు నగదు బహుమతులను అందించారు.రిటైర్డ్ ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, బొట్టా రామచంద్రయ్య నాయుడు, యూపీ రాయుడు, స్రవంతి, ముని కుమార్, శ్రీనివాసులు, గోపాలకృష్ణలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భగవాన్ గీతా సేవా సత్సంగం ప్రముఖులు తుంగా వెంకటరమణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చీనేపల్లి చంగయ్య, అరవ రమణయ్య,సునీత,రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ రవీంద్ర నాయుడు, ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు రామ్మోహన్, వెంకట శివ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అసిస్టెంట్ డాక్టర్ టి. గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లివెంకటరమణలు విచ్చేసిన ప్రముఖులను పట్టు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# భక్తిశ్రద్ధలతో నడుమ సత్యసాయిబాబా జయంతి

### – భక్తులకు అన్నదానం,పలు సేవా కార్యక్రమాలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణం భగవాన్ పుట్టపర్తి సత్యసాయి బాబా 100 జయంతి వేడుకలను పట్టణంలో ఆదివారం అత్యంత వైభవంగా జరుపుకున్నారు.సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని జ్యోతి చౌక్ వద్ద జరిగిన ఈ వేడుకలలో పలు సేవా కార్యక్ర మాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు జాకెట్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నవంబర్ 23న జయంతి,ఏప్రిల్ 24 వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం శుభపరిణామమన్నారు.సేవాసమితి గౌరవాధ్యక్షుడు వివి రెడ్డి,అధ్యక్షుడు షాజహాన్ ఖాన్ ఇతర సభ్యులను ప్రశంసిస్తున్నామన్నారు.ఇంతటి బృహత్తర కార్యక్రమంలో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అదృష్టంగా భావిస్తున్నా నన్నారు.మున్ముందు మరింత గొప్పగా ఈ కార్యక్రమాలునిర్వహించాలని,ఎందుకు తన వంతు సహాయ,సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ వి.వి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా అన్నదానం కార్యక్ర మాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులుకుడుము శ్రీనివాసులు, టి.మహబూబ్ బాషా, ఎం.ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి,బంగారు వెంకట రమణ, కనకంటి వెంకటరమణ ,పి.సమీవుల్లా, గుడిపల్లి నారాయణస్వామిరెడ్డి,సత్యసాయిసేవా సమితి కన్వీనర్‌శేఖరాచారి,మహేష్,కృష్ణమూర్తి పాల్గొన్నారు.



# వైసీపీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

### – మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనలు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ప్రతి కార్యకర్త కర్తవ్యం కావాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి వాల్మీకిపురంలో జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన ఆయనకు స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో పేద ప్రజలు సంతోషంగా ఉండే వారని,ప్రస్తుత కూటమి పాలనలో ఏ ఒక్క రంగానికి సంబంధించిన ప్రజలు సంతోషంగా లేరన్నారు.ముఖ్యంగా రైతులు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించక తీవ్ర ఆందోళనకు లోనవుతున్నట్లు చెప్పారు.తుఫానులు, వరదలలో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే పరిస్థితి కూడా లేదన్నారు.విద్య,వైద్య రంగాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని,సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో నాడు – నేడు,వివిధ పథకాలతో విద్యా వైద్య రంగాల అభివృద్ధికి విశేష కృషి జరిగిందన్నారు.గ్రామీణ,పేదవర్గాల ప్రజలకు మెరుగైన ఉన్నత శ్రేణి వైద్య సేవలను అందించడం,వైద్య విద్యను అందుబాటులోకి తేవడానికి వైసీపీ పాలనలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను మంజూరు చేయడం జరిగిందన్నారు.అయితే కూటమి ప్రభుత్వం ఈ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు కుట్రలు పన్నుతూ వైద్య విద్యను పేద వర్గాలకు దూరం చేస్తోందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలను వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని,ప్రజా,విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తున్నా కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదన్నారు.ఏడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారని, డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజల్ని ఏమారుస్తూ పాలకులు కాలాన్ని వెల్లదీస్తున్నట్లు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు,మోసాలను వైసీపీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ వైసీపీ బీసీ విభాగం అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, మండల అధ్యక్షుడు పులి శివకుమార్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,విఠలం మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ రెడ్డి,నాయకులు వల్లూరు చలపతి,విశ్వనాథ్, షమీ, రాయుడు,సత్య,జబీవుల్లా,తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టర్ నాగరాజుకు ఘన సన్మానం




**వీరబల్లి మేజర్ న్యూస్ :** భూటాన్లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కొర్లకుంట నాగరాజు బంగారు పతకం సాధించడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విఆర్డియెస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించడానికి తర్ఫీదు ఇచ్చిన కోచ్‌కు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తనని ప్రోత్సహిస్తే మరిన్ని పతకాలు సాధిస్తానని నాగరాజు అన్నారు. నాగరాజును సిరిగిరి కుళాయిరెడ్డి, విఆర్డియెస్ సురేంద్రారెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు తాళ్లపాక నటరాజ, శ్రీనివాసులు, బసిరెడ్డి, మల్లికార్జున, ఫైబర్ నెట్ మస్తాన్, మిత్రులు వినయ్ కుమార్, రాహుల్, రుక్సర్ తదితరులు అభినందించారు.ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ మైన్స్ అధికారి నటరాజ మాట్లాడుతు క్రీడల్లో సత్తా చాటితే ఏదైనా సాధించగలమని నిరూపించిన నాగరాజును ప్రతి క్రీడాకారుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో మండలంలోని క్రీడాకారులను ఆదుకోవడానికి తమ వంతు సహాయసహకారాలుఅందిస్తామనికోరారు.విఆర్డియెస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతుక్రీడాకారులనుఆర్థికంగాప్రోత్సహించిడానికి ముందుకు వచ్చిన నటరాజకు, మిగతా అధికారులకు ధన్యవాదములు తెలుపుతున్నామని తెలిపారు.

## ఘనంగా సాయిబాబా శతజయంతి ఉత్సవాలు



**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి సాయిబాబా 100వ శత జయంతి ఉత్సవాలను సంబేపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంబేపల్లి మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఆదివారం ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పుట్టపర్తి సాయిబాబా సంకీర్తనలు భజనలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి సంబేపల్లి మండల ప్రజలు జయంతి ఉత్సవాలలో పాల్గొని సాయిబాబా 100వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సునీల్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపురమ్మ తల్లికి పార్కింగ్ టైల్స్ వితరణ


**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దుద్యాల గ్రామంలో వెలసియున్న కొత్తపరమ్మ తల్లికి ఐదు లక్షల రూపాయల విలువగల పార్కింగ్ టైల్స్ ను దాత అంకం నాగరత్నమ్మ అంకం జయ చంద్రారెడ్డి రిటైర్డ్ సిరికల్చర్ అధికారి వారి కుటుంబ సభ్యులు అందజేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు కోటీశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కొత్త పురమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి చుట్టూ పార్కింగ్ టైల్స్ ను వితరణ చేస్తానని దాత తెలిపారు అన్నారు. 2 లక్షల రూపాయల నగదును దాత అందజేశారని మూడు లక్షల రూపాయలు త్వరలో అందజేస్తానని తెలిపినట్లు తెలిపారు ఈ సందర్భంగా దాతను, కుటుంబ సభ్యులను ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించడం ఎంతో ఆనందంగా సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైల్వేకోడూరులో ఘనంగా శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు

– వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల





**రైల్వేకోడూరు,మేజర్‌న్యూస్** : శ్రీ సత్య సాయి బాబా స్వామివారి శత జయంతిని పురస్కరించు కొని ఆదివారం నాడు రైల్వేకోడూరు పట్టణం గిరిజమ్మ వీధిలో ఉన్న శ్రీ సత్యసాయి మందిరంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు., ఈ జయంతి వేడుకలకు ఆలయ ధర్మకర్త బండి ఓబుల్ రెడ్డి ఆహ్వానం మేరకు మాజి ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీ సత్యసాయి బాబా మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మరియు కమిటీ సభ్యులు బత్యాల ని స్వామివారి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్సిటీలో డిసెంబర్ 8 నుండి 10 వరకు వర్క్‌షాప్

– ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి

**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపం లోని (మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం వారు ఐఈఈఈ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్) ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్) కమ్యూనికేషన్ సొసైటీ స్టూడెంట్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో (వైర్‌లెస్ కనెక్టివిటీలో పురోగతి : టెక్నాలజీస్,సిస్టమ్స్ నెట్‌వర్క్ ఎవల్యూషన్) అనే అంశంపై డిసెంబర్ 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ వర్క్‌షాప్ కు ఐఈఈఈ కమ్యూనికేషన్ సొసైటీ స్టూడెంట్ చాప్టర్ వారి 5000 యూఎస్ డాలర్స్ (4,48,120 రూపాయల)ను ఫండును నిధుల రూపంలో మంజూరు చేసినట్లు ఆయన అన్నారు. ఐఈఈఈ కమ్యూనికేషన్ సొసైటీ స్టూడెంట్ చాప్టర్‌వారిఈ వర్క్ షాపును అంతర్జాతీయ స్థాయిలో ఐఈఈఈ మెంబెర్ షిప్ కలిగిన ఇంజనీరింగ్ విద్యార్థులకు వైర్లెస్ కమ్యూనికేషన్ రంగంలో తాజా మార్పులు,అభివృద్ధులు,ఆధునిక సాంకేతికపరిజ్ఞానం,నెట్‌వర్క్‌సిస్టమ్‌ల పరిణామం వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కన్వీనర్లు డాక్టర్ రాజశేఖరన్,డాక్టర్ సి.కుమార్, కో–ఆర్డినేటర్స్‌డాక్టర్‌అరవిందరాజ్, డాక్టర్ జి.



నాగాశ్వేత జి.సుబ్బారావువ్యవహరిస్తారని ఆయన అన్నారు. ఈసందర్భంగా ఐఈఈఈ కమ్యూనికేషన్ సొసైటీ స్టూడెంట్ చాప్టర్ వారికి యూనివర్సిటీ ఫౌండర్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్, ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మరియు రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్లు ధన్యవాదాలు తెలియజేశారు.

# మిట్స్ యూనివర్సిటీలో ఘనంగా ఎన్.సి.సి దినోత్సవ వేడుకలు

– ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్




**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఆదివారం 77వ ఎన్.సి.సి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ హాజరై ఎన్.సి.సి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948లో స్థాపించబడిన ఎన్.సి.సి భారతదేశంలోని యువతలో క్రమశిక్షణ,దేశభక్తి మరియు కర్తవ్య భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు .ఐక్యత, క్రమ శిక్షణతో అందరు కట్టుబడి ఉండాలని, స్నేహ భావంతో ముందుకు సాగాలని క్యాడెట్స్ తో అన్నారు. ప్రతి క్యాడెట్ సేవా దృక్పథం కలిగి ఉండాలని దేశానికి సమస్య వచ్చినప్పుడు ఓ సైనికుడిలా పనిచేయాల న్నారు. అనంతరం ఎన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ మిట్స్ యూనివర్సిటీ 2024-2025 విద్యాసంవత్సరానిక ి గాను ఉత్తమ ఇనిస్టిట్యూటుగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో గుర్తింపు రావడం,గుజరాత్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ స్థాయి రాక్ క్లైంబింగ్ క్యాంపులో యూని వర్సిటీ ఎన్.సి.సి విద్యార్థి రాణిస్తున్నాడని మరియు ఢిల్లీలో జరిగిన తల్ సైనిక్ క్యాంపు నందు పాల్గొన్న విద్యార్థులు వివిధ విభాగాలలో వెండి పథకాలు సాధించినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా 2026వ సంవత్సరం ఢిల్లీలో జనవరిలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడులో కూడా మిట్స్ యూనివర్సిటీనుండిఒకవిద్యార్థి పాల్గొన్నే అవకాశం ఉందనిఅయనతెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిని స్పాల్ డాక్టర్ పి.రామ నాథన్,ఎన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్‌నవీన్ కుమార్ ఎన్సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు.



# ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం భగవాన్ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పీ.డీ వెంకటరత్నం ముఖ్య అతిథిగా హాజరై భగవాన్ సత్య సాయి బాబా చిత్రపటానికి పూజలు నిర్వహించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిస్వార్ధంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు, నిరుపేద విద్యార్థులకు ఉచితంగా తాగునీరు, విద్య, వైద్యం తో పాటు నిరుపేద ప్రజలకు సేవ చేసి రాష్ట్రం తో పాటు ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయుడుగా చరిత్రలో నిలిచిపోయాడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణమ్మ, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు సుజాత , పుష్ప కుమారి, బాలగంగాధర్, భూదేవి,ఎఫ్ ఏ లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెరటి తోట విత్తనాల పంపిణీ




**కలికిరి మేజర్ న్యూస్:** జాతీయ సేవా పథకం( ఎన్ఎస్ఎస్) క్రింద వారం రోజులపాటు శిబిరాన్ని నిర్వహిస్తున్న ఎస్ వి వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆఖరి రోజులో భాగంగా రైతు సేవ కేంద్రంలో పెరటి తోట మొక్కల విత్తనాలను గ్రామస్తులకు, గ్రామీణ మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆఖరి రోజులో భాగంగా ముగింపు వేడుక జరిగింది. కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ వారిలోని సామాజిక సేవాభావం, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు అభివృద్ధి చెందాయని, జాతీయ సేవా పథకం లో వారి అనుభవాన్ని గ్రామస్తులతో పంచుకొని వారికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ మరియు అసోసియేట్ డీన్ రిప్రజెంటేటివ్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్న కృషి విజ్ఞాన కేంద్ర సిబ్బందికి, గ్రామ స్తులకు పాఠశాల ఉపాధ్యాయులకు మరియు పాఠశాల విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకురాలు స్వాతి, గ్రామస్తులు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మడుగును తలపిస్తున్న రోడ్డు

**గాలివీడు,మేజర్‌న్యూస్ :** మండలంలోని నూలూరి పంచాయతీ నాగురు మండల పలక సమీపంలో రోడ్డు మడుగును కల్పిస్తున్నది. గాలివీడు కోనంపేట రహదారిలోని నాగురు మండల పల్లెలో ఒక మీటరు లోతు రోడ్డు గుంత పడినది వర్షం వస్తే గుంత పూర్తిగా నిండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత రెండు నెలల నుంచి రోడ్డుపైన పడిన గుంతలు యధావిధిగా ఉన్నాయి. నిత్యం ఈ రహదారి గుండా ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు వెళుతుంటాయి. స్కూటర్ లిస్టులు కార్లు మడుగులు కల్పిస్తున్న గుంత గుండా వెళ్లాలంటే అడవి పోతున్నారు. గత రెండు నెలలుగా ఇదే విధంగా ఇబ్బందులు పడుతున్న వాహనదారులను ఆర్ఎంపి అధికారులు ఏమాత్రం పట్టించుకో లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పొడిచాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.



# చిన్నపాటి వర్షానికి నీటి కుంటలు తలపిస్తున్న రోడ్లు

ఇవి రోడ్లంటారా?మరమ్మతులు చేసే వారూ లేరా ?



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఓబులవారి పల్లెలో రోడ్లకు మరమ్మత్తులు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి జయ రామయ్య డిమాండ్ చేశారు.నీటి కుంటలు అనుకోకండి ఇవి ఓబులవారిపల్లి రెవిన్యూ తాసిల్దార్ ఆఫీస్ దగ్గర ఉన్న రోడ్ల పరిస్థితి ఇలా అధ్వానంగా ఉంటే ఎలా అని సామాన్యుల సైతం ప్రార్థించే స్థాయిలో ఉంది. 18 నెలలుగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇలాంటి రోడ్ల పైన దృష్టి పెట్టకుండా చిన్న ఓరంపాడు క్రాస్ నుంచి జీవీపురం దాకా డబుల్ రోడ్లు వేసిన ఇలాంటి రోడ్ల పరిస్థితి ఇలా ఉంటే ఎలా అని విచారిస్తూ ప్రశ్నిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లిక రమణ తదితరులు డిమాండ్ చేశారు.



# గురిగింజకుంట కొండయ్య నాయుడు దశదిన కార్యక్రమంలో హాజరైన జనసేన నేత రామ శ్రీనివాస్

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లి మండలం మడితాడు గ్రామపంచాయతీలోని ఎగువ నాయుని వారి పల్లిలో తెలుగుదేశం సీనియర్ నేత కొండయ్య నాయుడు దశదిన కార్యక్రమంలో భాగంగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు మరియు కూటమి నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామా శ్రీనివాస్ మాట్లాడుతూ కొండయ్య నాయుడు లాంటి మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తి మన మధ్య లేకపోవడం తీరని లోటని ఆయన ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర బీసీ సాధికార సమితి పాలఏకరి కన్వీనర్ రైల్వే కోడూరు నియోజకవర్గ పరిశీలకులు గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, బీజేపీ మండల అధ్యక్షులు యస్ వి రమణ గౌడ,రెడ్డిమల్లప్ప నాయుడు, సిద్ధమనాయుడు,చంద్రశేఖర్ నాయుడు తదితర కూటమి శ్రేణులు రామయ్య, శివశంకర్,అశోక్, సిధేశ్వర్, కేశవ, అమరేంద్ర పాల్గొన్నారు.



# మదనపల్లి మెడికల్ కళాశాల వద్ద తీవ్ర ఉద్రిక్తత

▪ టిడిపి,వైసిపి శ్రేణుల మధ్య ఘర్షణ ▪ ఇరు పార్టీల వారిని చెదరగొట్టిన పోలీసులు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఏపీలోని కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది.ఈ విధానాన్ని ప్రతిపక్ష వైఎస్ఆర్సిపి తీవ్రంగా విమర్శిస్తోంది.ఈ అంశంపై టిడిపి,వైసిపి నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు పెద్దిరెడ్డి కుటుంబంపై ఘాటు విమర్శలు చేయడమే కాకుండా పిపిపి విధానం వల్ల ఒనగూరే ప్రయోజనాలపై క్లుప్తంగా వివరించారు.దీనిపై తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అనుచరులు కొందరు శ్రీరామ్ చినబాబుపై సవాల్ విసిరారు. పెద్దిరెడ్డి కుటుంబంపై విమర్శలు చేస్తే ఊరుకోమని అవసరమైతే కళాశాల వద్దకు కళాశాల వద్దకు వస్తామని అక్కడే తేల్చుకుందామన్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అనుచరులు కొంతమంది ఆదివారం మెడికల్ కళాశాల వద్దకు చేరుకోగా విషయం తెలుసుకున్న శ్రీరామ్ చినబాబు అనుచరులు,టిడిపి శ్రేణులు అక్కడికి పెద్దఎత్తున చేరుకున్నాయి.ఈనేపథ్యంలోచోటుచేసుకున్న ఘర్షణలో టిడిపి శ్రేణులు,వైసిపి కార్యకర్తలపై విరుచుకుపడ్డారు.గత ఐదేళ్ల కాలంలో దాడులు, దౌర్జన్యాలు చేసి ఇప్పుడు నీతులు చెబుతారా అంటూ ఆరోపించారు.ఇది వైసీపీ ప్రభుత్వం కాదని,రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వమని వైసిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మెడికల్ కళాశాల వద్దకు చేరుకుని ఇరువర్గాల వారిని చెల్లాచెదురు చేశారు.టిడిపి,వైసిపి శ్రేణులను అక్కడి నుండి పంపించి వేయడంతో వివాదం సద్దుమణిగింది.పిపిపి విధానంపై ఆరోపణలు,ప్రతి ఆరోపణలతోవైసిపి,టిడిపి నాయకులు తీవ్రవ్యాఖ్యలు చేసుకుంటున్నారు.ఇది ఇంకా ఎటువంటి పరిస్థితులకు దారితీస్తుందో వేచి చూడాలి.

# " అన్నమాచార్య యూనివర్సిటీలో ఐదు రోజుల జాతీయ స్థాయి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ "

**రాజంపేట,మేజర్‌న్యూస్ :**
అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగం ఆధ్వర్యంలో, జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెంటర్ సహకారంతో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నవంబర్ 24వ తేదీ సోమవారం నుండి నవంబర్ 28వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమం "సెక్యూరింగ్ స్మార్ట్ గ్రిడ్స్ విత్ క్వాంటం-సెక్యూర్ సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ వెహికల్" అనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆధునిక అంశంపై జరగనుంది. ఈ ఎఫ్ డిపీజవహర్లాల్‌నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనంతపురం స్పాన్సర్ చేస్తోంది.ఈ ఎఫ్ డి పి అధ్యాపకులు స్మార్ట్ గ్రిడ్ డేటా రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాల ఇంటిగ్రేషన్లో ఉన్న సైబర్ రిస్క్‌, క్వాంటం సెక్యూర్ ఎన్క్రిప్షన్ పద్ధతులు, భవిష్యత్ విద్యుత్ వ్యవస్థల్లో సైబర్ భద్రత అవసరం, గ్రిడ్ మానిటరింగ్లో అడ్వాన్స్డ్ మెషిన్ లెర్నింగ్ మరియు ఆర్టిఫిషియల్ ఇన్టెలిజెన్స్ అప్లికేషన్లు వంటి కీలక అంశాలను లోతుగా తెలుసుకోగలరు. ఈ శిక్షణ భవిష్యత్ పరిశోధనలు, ప్రాజెక్టులు, సాంకేతిక అభివృద్ధి మరియు విద్యార్థుల మార్గదర్శకతకు గొప్ప ఉపయోగాన్ని అందిస్తుంది.ప్రస్తుత కాలంలో స్మార్ట్ గ్రిడ్స్, ఎలక్ట్రిక్ వాహనాల విస్తరణ, మరియు సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ విద్యుత్ రంగంపై భారీ ప్రభావం చూపుతున్నాయి. అయితే, వీటితో పాటు సైబర్ దాడులు, డేటా భద్రత సమస్యలు, మరియు గ్రిడ్‌స్టెబిలిటీ సమస్యలు కూడా వేగంగా పెరుగుతున్నాయి.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా క్వాంటం కంప్యూటింగ్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. రేపటి రోజుల్లో క్వాంటం కంప్యూటర్లు ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఎన్క్రిప్షన్ సిస్టమ్ను సులభంగా బద్దలు కొట్టే పరిస్థితి వస్తోంది. ఈ నేపథ్యంలో క్వాంటం సెక్యూర్ సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ నెట్వర్క్ భద్రత, స్మార్ట్ గ్రిడ్ రక్షణ వంటి అంశాలు అత్యంత కీలకంగా మారాయి.ఈ కార్యక్రమాన్ని అన్నమాచార్య యూనివర్సిటీ ప్రముఖాధికారులైన డా. ఇ. సాయి బాబా రెడ్డి (వైస్ చాన్సలర్), డా. ఎన్.మల్లికార్జున రావు (రిజిస్ట్రార్), డా. ఎస్.ఎం.వి. నారాయణ (ప్రిన్సిపాల్), డా. పి. బాల చెన్నయ్య (విభా గాధిపతి - ఈఈ ఈ) వారి ఆశీస్సులు మార్గదర్శకత్వంతో ఈఈఈ విభాగం నిర్వహిస్తోంది.ఈఎఫ్‌డిపి దేశంలోని ప్రముఖ సంస్థల నుండి జాతీయ స్థాయి వనరుల వ్యక్తులు పాల్గొననున్నారు. ఇందులో నీట్ వర్ంగల్ చెందిన డా.ఎం. సైలజ కుమారి, ఐఐఐ తిరుపతికి చెందిన డా. విక్రమ్ కుమార్ పుడి మరియు డా. విష్ణుష్ వీ, ఎన్ఐటి నుండి డా. సురేశ్ మిక్కిలి, పుదుచ్చేరి నుండిడా.హేమచందర్ అల్లం సెట్టి, ఆంధ్రప్రదేశ్క చెందిన డా. సూర్యాంష్ డోంగ్రే, టివిఎస్ మోటార్స్ బెంగళూరుకుచెందినడా.కోలాసంపంగి సమ్బయ్య, క్వాంటం రీసర్చ్ ల్యాబ్స్ బెంగళూరు నుంచి డా. కార్తీగనేష్ దురై, అలాగే వరంగల్కు చెందిన డా. ఎన్.వి. శ్రీకాంత్ తిరుపతి నుండి డా. అరవింద్ ఎస్తమముఖ్యమైన సెషన్లను నిర్వహించనున్నారు.

# కిల్లా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నిరసన

**పీలేరు,మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం గిరిజనుల ఆదివాసుల పైన అవలంబిస్తున్న వైఖరి పట్ల దాడుల పట్ల (ఏపీజివైఎస్ఎస్) గిరిజన యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్ పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు వెంకటగిరి రాజేష్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిల్లా విజయ్ కుమార్, రాజేష్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో కార్పొరేట్ శక్తుల లబ్ధి కొరకై అడవి సంపద అయినటువంటి కలప, ఖనిజాలు దోపిడీకి గురవుతున్న సందర్భాల్లో అటవీ సంపద,అటవికులైన ఆదివాసి గిరిజనులకే చెందాలని రాజ్యాంగబద్ధ నియమాలను కూడా కాలరాస్తూ కార్పొరేట్ శక్తుల ప్రభావంతో ఆటవి సంపదకై పోరాడుతూ ప్రశ్నించిన ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు బ్రిటీష్ కాలము నుంచి భారతదేశ అటవీ సంపదను కాపాడుతున్నటువంటి అడవి బిడ్డలైన ఆదివాసుల పైన కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి సరైనది కాదన్నారు అలాగే బీసీ సంక్షేమ సంఘం నాయకులు మహేష్ యాదవ్, గురునాథం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ఆదివాసులపైన చిత్తశుద్ధి ఉంటే ఆదివాసి బిడ్డల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎండిపిఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ వేలూరు పురుషోత్తం, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాల్లో చేపట్టిన ఆపరేషన్ కగార్ ఆదివాసి గిరిజనుల జీవితాలు బిక్కుబిక్కుమంటూ వెళ్ళదీయాల్సిన పరిస్థితి నెలకొందని ఆదివాసీలకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రత్యేక హక్కులు ఏమయ్యా అని ప్రశ్నించారు. సిపిఐ పీలేరు నియోజకవర్గ కన్వీనర్ టిఎల్ వెంకటేష్, విద్యార్థి




విభాగం నాయకులు భాను ప్రకాష్ మాట్లాడుతూ ఒకవైపు ఆదివాసి గిరిజనుల హక్కులను అణిచివేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పదేపదే ప్రకటనలు చేస్తున్న సమయంలో ఆదివాసి గిరిజను సంఘాలు ఐక్యంగా రాజ్యాంగంలో పొందుపరిచిన తమ హక్కులను కాలరాస్తున్న తీరుపై గొంతెత్తడంతో ఆదివాసి గిరిజన జీవితాలు చిద్రమవుతున్నాయని అన్నారు. వైయస్సార్సీపి విద్యార్థి విభాగం నాయకులు మాలతోటి నరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాలలో చేపట్టిన ఆపరేషన్ కగార్ పై ఆదివాసి గిరిజన జీవితాల్లో ఆందోళనలు నెలకొన్నాయని అడవిని నమ్ముకున్న వారు క్షణక్షణం బిక్కుబిక్కుమంటూ జీవితాలు వెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో , ఎన్ ఎస్ యు ఐ నాయకులు సంపత్,,మాల మహానాడు జెట్టి మల్లికార్జున, సద్దల రామచంద్ర,ఎర్రబెల్లి మల్లికార్జున,ఇరాగన్న,గురప్ప తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సామాజికవర్గాన్ని ఏకతాటిపైకి తీసుకురావడమే లక్ష్యం

▪ ముస్లిం సంపూర్ణ సామాజిక అభివృద్దే ఐక్యవేదిక ధ్యేయం ▪ ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : ముస్లిం ఐక్యవేదిక విద్య ఉపాధి ఆరోగ్యం మహిళా సాధికారత,సామాజిక అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి స్పష్టం చేశారు.ఆదివారం మదనపల్లి పట్టణంలో అన్నమయ్య మరియు కడప జిల్లాల ముస్లిం ఐక్యవేదిక గౌరవ సలహాదారులు డాక్టర్ ఎస్.కే బాషా ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి హాజరై జిల్లాలో కమిటీలను ఏర్పాటు చేసి కొంతమందికి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా ముస్లింలను ఓటు బ్యాంకుగానే వాడుకుని విస్మరిస్తున్నారని పేర్కొన్నారు.ముస్లింలకు అభివృద్ధిలో వాటా లేదని,సంక్షేమంలో సమానత్వం ఉండదని ముస్లింలను పాతాళంలోకి నెట్టివేయబడుతున్నారని ఆరోపించారు.ఇందులో భాగంగానే ముస్లింల ఐక్యవేదిక సంపూర్ణ హక్కుల సాధన కోసం,జాతిని మేల్కొల్పే విధంగా చైతన్య పరచుతోందని గుర్తుచేశారు.ముస్లింల సంపూర్ణ సామాజిక అభివృద్ధి సాధించే దిశగా ఐక్యవేదిక ప్రత్యేక ప్రణాళికలతో పనిచేస్తూ జాతిని జాగృతం చేయడానికి ముందుకు సాగుతుందని చెప్పారు.గడిచిన ఐదేళ్లకుపైగా ముస్లింల సామాజిక హక్కుల సాధన కోసం ముస్లింల ఐక్యవేదిక రాజీలేని పోరాటం కొనసాగిస్తోందన్నారు.నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం సామాజిక వర్గానికి ముస్లిం ఐక్యవేదిక బలమైన శక్తిగా నిలబడిందన్నారు. రానున్న రోజుల్లో ముస్లింల సామాజిక అభివృద్ధి కోసం మరింత దూకుడుగా ముందుకు సాగడంతో పాటు హక్కుల కోసం పోరాడేందుకు ముందు ఉంటామన్నారు. ఈ క్రమంలోనే మదనపల్లెలో మదనపల్లితోపాటు అన్నమయ్య జిల్లాలోను కమిటీలు వేయడం జరిగిందని తెలిపారు.ముస్లింలకు చట్టసభల్లో అవకాశాలు కల్పించడం రాజకీయ రిజర్వేషన్ల కోసం డిసెంబర్ ఒకటో తారీఖున నంద్యాల నుండి పాదయాత్రకు శ్రీకారం చుట్టామని ప్రకటించారు.మనకోసం మన అభివృద్ధి కోసం ఈ కార్యక్రమంలో ముస్లింలంతా భాగస్వాములై జయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు.అన్నమయ్య కడప జిల్లాల గౌరవ సలహాదారులు డాక్టర్ ఎస్.కే బాషా మాట్లాడుతూ ముస్లిం ఐక్యవేదిక ద్వారా జాతిని మేల్కొల్పుతూ అభివృద్ధి చేయడానికి ఎప్పుడూ ముందు ఉంటామని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ కూడా ఉర్దూ భాషను అధికార భాషగా గుర్తించి ప్రభుత్వ కార్యాలయాలు మరియు వ్యవహారాల్లో వినియోగించాలని డిమాండ్ చేశారు .ముఖ్యంగా ముస్లిం విద్యాభ్యాసంలో వెనుకబడి ఉండటం చేత సమాజంలో ఇప్పటికీ ముందుకు సాగలేక పోతున్నారని,ఈ విషయంలో జాతిని చైతన్య పరచాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.రానున్న అన్ని ఎన్నికల్లో ముస్లింలకు జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్లు అమలుచేయాలన్నారు.ముస్లింలలోనిఅన్నివర్గాలు ఐక్యంగా న్యాయమైన హక్కుల సాధన కోసం కలిసి ముందుకు సాగుదామని పిలుపు నిచ్చారు.అనంతరం పలువురు ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ పిల్లలు విద్యాభ్యాసంలో వెనుకబడి ఉన్నారని వారిని మేల్కొల్పి అందరూ చదువుకునే విధంగా ప్రోత్సహించే ముందుకు తీసుకు వెళ్ళగలిగితే అన్ని రంగాలలోనూ ముస్లింలు ముందుంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి పట్టణ అధ్యక్షులు ఏ. బావాజీ,పట్టణ కార్యదర్శి సోహెల్,పట్టణ జాయింట్ సెక్రటరీ ఎస్.బావాజాన్,మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఖాదర్ బాషా,కురబలకోట మండల అధ్యక్షులు ముబారక్ సాహెబ్,రామసముద్రం మండల అధ్యక్షులు ముబారక్,పీలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సమీరుద్దీన్,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు పఠాన్ ముబారక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# 26న విజయవాడలో ఏపీఐఐసీ డైరెక్టర్‌గా నా ప్రమాణ స్వీకారం

▪ 30న మదనపల్లిలో జనసేనానికి కృతజ్ఞత ర్యాలీ ▪ ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ మైఫోర్స్ మహేష్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : ఏపీఐఐసీ డైరెక్టర్‌గా 26వ తేదీన విజయవాడలో మైఫోర్స్ మహేష్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలియజేసే నేపథ్యంలో నవంబర్ 30 (ఆదివారం) ఉదయం 10:30 గంటలకు మదనపల్లి పట్టణంలో జనసేన శ్రేణులతో భారీ "కృతజ్ఞత ర్యాలీ" నిర్వహించనున్నట్లు డాక్టర్ మైఫోర్స్ మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఎంజి గ్రాండ్స్ నందు గల జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా నాతోపాటు నడుస్తూ జనసేన కోసం కృషి చేస్తూ,నా ప్రతి అడుగులో నన్ను ప్రోత్సహించిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఏపీఐఐసి డైరెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రజలందరితో కలిసి ఈ ఆనందాన్ని పంచుకోవాలనుకుంటున్నానన్నారు. ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ డబ్బు,పలుకుబడికి ప్రాధాన్యతనివ్వరని,పార్టీ కోసం నిస్వార్ధమైన సేవలందించినందుకు తనకు స్టేట్ డైరెక్టర్ పదవి అప్పగించడమే ఇందుకు నిదర్శనమన్నారు. అనంతరం జనసేన జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర నారాయణ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ ఉదయం 10:30 గంటలకి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఏపీఐఐసి కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై,అంబేద్కర్ సర్కిల్,సీటీఎం రోడ్డు,టౌన్ బ్యాంక్ సర్కిల్,బెంగళూరు బస్టాండ్,కృష్ణదేవరాయ సర్కిల్ ,ఎన్టీఆర్ సర్కిల్,మార్కెట్ యార్డ్,జనసేన కార్యాలయం మీదుగా తిరిగి ఏపీఐఐసీ కార్యాలయానికి చేరుకుంటుందన్నారు.జనసేన నాయకురాలు జయ భవ్య కిషోర్ మాట్లాడుతూ 30వ తేదీన కృతజ్ఞత ర్యాలీతోపాటు అభినందన సభ ఏర్పాట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయని,రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని,కుప్పం ఇన్చార్జ్ నరేష్,మైఫోర్స్ అధ్యక్షుడు ఉమేష్,పూతలపట్టు నాయకుడు స్వేరో మహేష్,రాజంపేట మహిళా నాయకురాలు రెడ్డి రాణి రాయల్ తదితరులు ఆహ్వాన కమిటీలో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమ విజయానికి ఆర్గనైజింగ్ ,స్టేజ్ కోఆర్డినేషన్,క్యాంపెనింగ్,ఫుడ్ కమిటీలను విస్తృతంగా ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ డాక్టర్ మైపోర్స్ మహేష్‌కి ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ పదవిని అప్పగించినందుకు మదనపల్లెజనసేన పార్టీ తరపునకృతజ్ఞతలుతెలియజేస్తున్నానన్నారు. ప్రతి జనసేన కార్యకర్త,మదనపల్లి ప్రజలు,మైఫోర్స్ సభ్యులు తప్పకుండా హాజరవుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది.

# ముమ్మరంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీలు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలంలో జరిగిన ఉపాధి హామీ కరువు పనులపై ఏపీవో అంజనప్ప సూచనలతో డిఆర్పిలు అనిల్, శ్రీనివాస్ నాయకులు ముమ్మరంగా సామాజిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామసభలు నిర్వహించి చేసిన ఉపాధి హామీ పనులు వాటి వల్ల ఉపయోగం, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ప్రజలు, కూలీలతో సమీక్షించి వారి అభిప్రాయ సేకరణచేపడుతున్నారు.గతమూడు రోజులుగా డిఆర్పిలు గ్రామాలు చేపట్టిన ఇంకుడు గుంతలు, పండ్ల తోటల పెంపకం, పశుగ్రాసం పెంపకం, మొక్కలుపెంపకం,పశువులనీటితొట్టెలు, గోకులాలు, తదితర ఉపాధి హామీలో చేపట్టినపనులనుతనిఖీలునిర్వహిస్తున్నారు.ఈగ్రామసభలకు స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి కూలీలు, ప్రజలు హాజరవుతున్నారు.

# కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను ఏకపక్షంగా ప్రకటించడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది.కార్మిక చట్టాలు నిర్వీర్యమయ్యే లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేసింది.ఈ మేరకుఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక సంఘాలు సుదీర్ఘ పోరాటాల ద్వారా ఎంతగానో కష్టపడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు నిర్వీర్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మిక చట్టాలు ఇప్పటివరకు కొంతమేరకు కార్మికుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ వచ్చాయని తెలిపారు.అనేకపరిమితులువున్నప్పటికీ,వేతనాలు, పనిగంటలు, సామాజిక భద్రత,పారిశ్రామిక భద్రత, తనిఖీ,సమిష్టి బేరసారాలు వంటివి కొంతవరకు అమల్లో వుండేవని పేర్కొన్నారు.చట్టాలను కార్మికులకు మరింత అనుకూలంగా మార్చడానికిబదులుగా,కార్మికుల హక్కు లను నీరుగార్చేకొత్తలేబర్‌కోడ్‌లుఅమలు చేయడం దురదృష్టకరమన్నారు.కార్మికుల హక్కులు దీర్ఘకాలం నుండి వున్నాయని,అవన్నీ వారు పోరాడి సాధించుకు న్నవేనని పేర్కొన్నారు.జాతీయ,అంతర్జాతీయ పెట్టుబడు లను ఆకర్షించడమే ప్రధానలక్ష్యంగా కోడ్‌లు వున్నా యని,పైగా కార్మిక వర్గం సమ్మె చేసే హక్కును లేకుండా చేయాలని, కార్మికులుచేసేఏకార్యక్రమం అయినా నేరపూరితం చేయాలని ఆ కోడ్‌లు చెబుతున్నా యని వివరించారు. కార్మికులతోచర్చలు,సంప్రదింపులుజరపకుండాకోడ్‌లను అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడాన్ని ఖండించారు. ఈ లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించాలని,కేంద్ర ప్రభుత్వ నిరంకుశవైఖరినిప్రతిఘటించేందుకు,మరింత సమగ్రమైన రీతిలో కార్మికుల హక్కులను కాపాడుకునేం దుకు ఐక్య పోరాటాలనునిర్మించడంలో భాగస్వామ్యంకావాలనిఅన్ని కార్మిక సంఘాలు,ప్రజాస్వామ్య శక్తులకు పిలుపునిచ్చారు.

# కోనసీమను తలపిస్తున్న చిట్వేలి అందాలు



## ఒకవైపు వర్షం చిగురిస్తున్న పచ్చని చెట్లు

**చిట్వేలి, మేజర్‌న్యూస్** : మండల వ్యాప్తంగా రెండు రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న వర్షాలు ఒకవైపు చిగురిస్తున్న చెట్లు, వాటి నడుమ తెల్లటి మేఘాలు పచ్చటి వాతావరణం పై అలా వెళుతూ ఉంటే కోనసీమను తలపించేలా చిట్వేలి అందాలు ఉన్నాయి. ప్రధాన రహదారి వైపు ప్రయాణిస్తుంటే ఆ ప్రయాణికులకు ఎటువైపు చూసిన పచ్చదనం కనపడుతుంది. అదేవిధంగా అడవి తల్లి మండలానికి దగ్గరలో మేమున్నా మంటూకొండ కోనల నుండి కురుస్తున్న వర్షాలకు జలపాతాలు మరో అందాలను అందిస్తున్నాయి. ఎటువైపు చూసిన పచ్చదనం చిగురిస్తున్న ఆ మొక్కలను చూసి తొలకరి చినుకుల నడుమ వృక్ష ప్రేమికులు అల్లరించిపోతున్నారు. చూడ చక్కని అందాలు చిట్వేలి సొంతమంటూ ఆ అందాలను చెట్ల రూపంలో చూపిస్తున్నాయి. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్న నినాదంతో కొందరు నాటిన చెట్లు మరి వాటి అందాలతో పులకరిస్తున్నాయి. ఎటు చూసినా పచ్చదనం చిగురుస్తున్న చెట్లు నడుమ విరబూస్తున్న పూలు సుగంధ పరిమళాలు విరజల్లుతూ దారి పొడవున కోనసీమ అందాలను తలపించే విధంగా తయారయింది. సాయంత్రం అయితే చాలు ప్రశాంత వాతావరణం ఎక్కడుందా అనుకొని అహల్లాదకరమైన గాలులు ఒకవైపు చల్లని పులకరింతతో అందాలు పిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో చిట్వేలి లోని ప్రజలు నీటి ప్రవాహాల వద్ద వృక్ష సంపద ఉన్నచోట అల్లాహ్కరమైన వాతావరణంలో ఆ అందాలను తిలకిస్తూ ప్రజలు ఆనందాన్ని పొందుతున్నారు. తెల్లటి మేఘాలు నేల తగిలినట్టు కనపడుతుంటే ఆ మేఘాల నడుమ నిలబడిన మనిషి వాటిని చూస్తూ పచ్చని చెట్ల నడుమ ఆ మేఘాలు వెళుతూ ఉంటే చూడచక్కగా అందాలను ఆ సోయగాలను అబ్బా చూస్తే చాలు అన్న విధంగా ప్రకృతి తల్లి పులకరిస్తుంది. నవంబర్, నుంచి డిసెంబర్, లోపల చిట్వేలి, మండలంలో ఈ అందాలను తిలకించేందుకు దూరప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగిస్తున్న ఈ ప్రాంత ప్రజలు సెలవులు పెట్టి మరి సొంత ఊరిని అక్కడున్న ప్రకృతిని చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మరికొందరు చిట్వేలి పరిసర ప్రాంతాల అందాలను రీల్స్ రూపంలో చూపిస్తూ వాట్సాప్ ,లో ఇంస్టాగ్రామ్ ,లో ఫేస్బుక్లో అప్లోడ్ చేస్తూ ఆనంద పడుతున్నారు. ఇంతటి సోయగాలు ఉన్న మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తే మరింత అందాలు చేకూరుతాయని ముఖ్యంగా పచ్చదనానికి కారణం రైతు ఆ రైతుకు మరింత సహకారం అందిస్తే ఆ రైతు పచ్చని పంటలు పండించడమే కాక ప్రకృతిని సైతం ప్రేమించేరైతుకుఎంతో ఉపయోగకరంగా ఉంటు ంది. మరి ఎందుకు ఆలస్యం చిట్వేలి కోనసీమ అందాలను చూసేందుకు వెళ్దామా మరి అక్కడే ఉన్న పురాతన ఆలయాల దర్శన భాగ్యాన్ని చేసు కుంటూపచ్చని చెట్లు చూసి ఆనందిద్దామా అంటూ సుదూరప్రాంతాల నుండి బయలుదేరుతున్నారు.

# ఎస్వీ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించిన రెడ్డి ప్రసన్న



## సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు పిచ్చయ్య గారి శ్రీరాములు తల్లి శ్రీలత

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్** : భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలా నగిరి ఒంటిమిట్ట గ్రామం కళ్ళ వీధికి చెందిన రెడ్డి ప్రసన్న. తన 21వ ఏటనే. ఎస్ వి యూనివర్సిటీ నందుబీటెక్ కంప్యూటర్ సైన్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది. యూనివర్సిటీ నందు 2021- 2025 సంవత్సరానికి గాను బీటెక్ కంప్యూటర్ సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించినందుకు యూనివర్సిటీ సిబ్బంది రెడ్డి ప్రసన్నపైప్రశంసలవర్షం కురిపించారు. రెడ్డి ప్రసన్న తల్లిదండ్రులైన పిచ్చయ్య గారి శ్రీలతతండ్రి శ్రీరాములు ఒంటిమిట్ట నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు. తమ కుమార్తె రెడ్డి ప్రసన్న గోల్డ్ మెడల్ సాధించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఒంటిమిట్ట మండల ప్రజలు గోల్డ్ మెడల్ సాధించినందుకు అలాగే తెలుగుదేశం పార్టీ. జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి మరియు మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి. క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్. ఎస్వి రమణ. తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు. ఒంటిమిట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు ఆమె పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



# ముక్కా ఫౌండేషన్ కనుల పండుగ

















# రైతన్న మా కోసం వారోత్సవాలు విజయవంతం చేయండి

## - వ్యవసాయ అధికారిణి హేమలత

**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండలంలో నేటి నుండి 29వ తేదీ వరకు నిర్వహించనున్న రైతన్న మా కోసం వారోత్సవాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారిణి హేమలత కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతి రైతు సేవ కేంద్ర పరిధిలోని ప్రతి రైతు కుటుంబానికి యంత్రాల లభ్యత, రైతుల అభిప్రాయాలు, వారి అవసరాల గురించి రైతులతో చర్చించి ఏపీ ఏఐఎంఎస్ అనే యాప్ లో పొందుపరచడం జరుగుతుందని, వర్క్ షాప్ నిర్వహించి ఈ రబీ సీజన్లో అలాగే 2026 ఖరీఫ్, రబీ సీజన్లకు ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే ఇన్చార్జ్ టీం లీడర్ గా సహాయకులుగా సచివాలయ సిబ్బంది వీఆర్వోలు పిఏసిఎస్ సభ్యులు మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొటారని తెలిపారు



